

# ప్రక్కా-ట్రిక్కు

-మంత్రవాది మహేశ్వర్

దేశజనాభా అరవై... సుమారు అరవై కోట్లు. దాంట్లోంచి పై తరగతి క్రింది తరగతి జనాభాను తీసిపారేస్తే — (ఎక్కడ పారేస్తాం) పోనీ తీసేస్తే — అబ్బలెక్కెందుకు గానీ అక్కడో తరగతుంది.

—జీతాలు సరిపోని తరగతి

—చిల్లరకొట్లో ఖాతాలు పెంచే తరగతి

—మొహమాటాల తరగతి

—ఇద్దరూ లేక ముగ్గురూ త్రికోణ సూత్రాన్ని తు చ. పాటిస్తున్నా యిబ్బందుల పాలవుతున్న తరగతి.

—అరుంధతీ నక్షత్రం కన్నా 'అప్పు'ను బాగా చూస్తున్న తరగతి.

ఇంక ఆ తరగతి ఏదో తెలిసిపోయే వుంటుంది. మధ్యతరగతి అని వదిలేస్తే నేను ఒప్పుకోను. అది మహాభయంకరమైన తరగతి. దానికి మరో భయంకరమైన పేరెట్టాలి.

పాపం! ఆ తరగతికే చెందుతాడు ఆ శాల్తీ. అమ్మానాన్నలు అందంగా ముచ్చటపడి పెట్టిన పేరు ప్రకాశరావు. అదే పేరు పెట్టినందుకు బలమైన కారణాలూ చెప్పారు వాళ్ళు అయితే వాళ్ళు మాత్రం అంత అందమైన పేరును 'ప్రక్కా'గా మార్చి ఖూనీచేసింది ముద్దుకోసమో, తమ అరవయ్యోఏట పిలవడానికి ఓపిక చాలకో.

ఇక అతనేం చేస్తున్నాడన్న ప్రశ్నకి కాఫీ త్రాగుతున్నాడనో, బనీను తొడుక్కుంటున్నాడనో చెబితే ఓల్డ్ జోక్ అవుతుంది... నవ్వరు... సరికదా. తిట్టిపోస్తారు డొక్కు జోకులేమిటాని—. అతగాడు సైన్స్ గ్రాడ్యుయేషన్ కాదు పోస్ట్ గ్రాడ్యుయేషన్ బయోకెమిస్ట్రీ లాంటి దాంతో కుస్తీపట్టి విజయం సాధించేయగానే యూనివర్శిటీ యధావిధిగా పి. జి. ముద్రేసిచ్చింది. అది మడిచి జేబులో పెట్టుకుని తన తాతగారి సెకెండ్‌హాండ్ సైకిల్‌మీద యింటికొచ్చేశాడు క్షేమంగా ప్రక్కా.

ఏవో — ఏన్నెన్నో టెస్ట్‌లు వ్రాశాడు. కొన్నింటికి ఇంటర్వ్యూలదాకా వచ్చాడు. తెలిసున్న ముఖాలేవీ ఇంటర్వ్యూబోర్డ్‌లో లేకపోవడం చేతో; వాళ్ళడిగిన డబ్బు తన దగ్గర లేకో, మరే కారణంచేతో పెద్ద ఉద్యోగాలు వెక్కిరించుకుంటూ వెళ్ళిపోయాయి నీకు-నాకు కనెక్షన్ కట్ చేస్తున్నట్లు. అయితే పరీక్షలు వ్రాయడంలో కొన్నేళ్ళు ఎక్స్‌పీరియన్స్ గడించేశాక ఓ పెద్దాఫీసులో ఓ చిన్న అకౌంట్స్ క్లర్క్‌గా జాయినై పోయాడు.

...అలా చేరినవెంటనే, యిలా సంబంధాలొచ్చేశాయి. పెళ్ళి సంబంధాలు

మూడు వేల నుంచి ముప్ఫై వేలంటూ ప్రక్కా రేటుని నిర్ణయించాయి అయితే కట్నం రేటు పెరుగుతున్న కొద్దీ పిల్లలో లోటుపాట్లు కూడా ఎక్కువవుతున్నట్లు గ్రహించాడు

పెళ్ళి చేసుకోమనే ఫోర్స్ యింట్లో ఎక్కువైంది.

మామ్మగారొకరు కన్నీరు పెట్టడం ప్రారంభించారు 'నే చూస్తానో లేదో' అంటూ —

'సెలక్షన్' నీ యిష్టం అన్నారు.

* * *

ఓ సారి బంధువులింట్లో అమ్మాయి

పెళ్ళి అని అంటే బయలుదేరాడు అందంగా ప్రక్క

అంతా హడావిడిగా వుంది ..

అటు – యిటూ తిరుగాడిన ప్రక్కు కళ్ళు ఓ చోట ఆగిపోయాయి

— ఆ అమ్మాయికి పద్దెనిమిదేండ్లుండ వచ్చు

ఆడపిల తరఫు వారై వుండొచ్చు.

వచ్చిన వాళ్ళకు ఎవరెవరికి ఏం కావాలో ప్రత్యేకంగా కనుక్కొని మరీ అందిస్తోంది ఆ అందాల పట్టుపరికిణీ.

ఆ అమ్మాయితో ఎలాగైనా మాట్లాడాలి.

'కోరిక' నాలుగడుగులు ముందుకు వేయించింది:

ఆ అమ్మాయి ప్రక్కుని చూసింది ... చూసి ఊరుకుందా? ఊహూ నవ్వింది.

చూసినప్పుడు ఏం అనిపించకపోయినా; చూసి నవ్వేసరికి గుండె రైట్‌కెళ్ళేసి వచ్చేసిందో సారి

"పేరేమైయుంటుందబ్బా..." ఆలోచనలో పడ్డాడు

"హలో... మీరు కాఫీ తీసుకుంటారా... కూల్ డ్రింక్ తీసుకుంటారా"

"... ... ..."

"ఏమండీ"

"ఆ" ఉలిక్కిపడ్డాడు.

ఇంతలో లోపల్నుంచి 'జయా ...' అంటూ పిలుపొచ్చింది

'వస్తున్నానమ్మా .. ఇప్పుడేవస్తానండి"

'జయ' ఆహా ఎంత చక్కని పేరు ఎంత చక్కని రూపం. ఎవరూ నన్నింతగా ఆకర్షించలేదే...' ప్రక్కు హార్ట్ గొడవ చేసింది.

## ప్రక్కు–ట్రిక్కు

"ఏమండీ"

"ఏమండోయ్... ఇదిగో కూల్‌డ్రింక్ తీసుకోండి"

"ఆ..."

"ఏమిటి పెళ్ళికొచ్చి తీక్షణంగా ఆలోచిస్తున్నారు ముందు ఈ డ్రింక్ తీసుకోండి"

"ఇందాక కాఫీయా డ్రింకా అని అడిగారు కదూ అప్పుడు నేనేం చెప్పలేదు మరి డ్రింక్ పట్టుకొచ్చేరేం"

"పోన్లెండి కాఫీ పట్టుకొస్తాను"

"ఆహా వద్దులెండి ఊరికే అన్నానుగానీ యిలాయివ్వండి చూడండి .. జయగారూ."

"ఆ జయగారూ... నా పేరు మీకెలా తెలుసు"

'తెలుసుకోవాలి అనుండాలి గానీ తెలుసుకోవడం ఎంతసేపండి"

"సర్లెండిగానీ ఏమిటో అడగబోయారు"

"పెళ్ళికూతురు వనజకి మీరేమవుతారు"

"వనజ మా పెద్దమ్మగారమ్మాయి"

"మీరేవూరి నుంచి వచ్చారు"

"అబ్బ యిక్కడేనండి చిక్కడపల్లిలో వుంటున్నాం మా నాన్నగారికి ఈ మధ్య వైజాగ్ నుంచి ట్రాన్స్‌ఫరైంది. అంతకు ముందు యిక్కడ మా అన్నయ్య ఒక్కడే వుండేవాడు తనేమో కెనరా బ్యాంకులో పనిజేస్తున్నాడు. నాటకాలంటే మహాపిచ్చి తనకి. మొన్నేదో వైజాగ్‌లో షూటింగ్ అయిందిటగిదండి, ఆ సినిమా ప్రొడ్యూసర్ మా అన్నయ్యకి ఛాన్స్ యిస్తానన్నాడట. మా అమ్మకి మా అన్నయ్య ధోరణి అసలు నచ్చదండి పోతే మా యింట్లో నేను ఒకర్తినే ఆడపిల్లను కదండి దాంతో కాలేజీ దూరం అయితే వెళ్ళడం కష్టమనీ కాలేజీ దగ్గరే యిల్లు తీసుకున్నాం యిప్పుడు మా అమ్మకి ఒక్కటే బెంగపట్టుకుంది ... దేనికీ అని అడగరేమండీ"

"ఆ దేనికి"

"మా యింటివాళ్ళు మమ్మల్ని యిల్లు ఖాళీచేయించడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు. ప్ప మా వాళు మరో యింటి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు ఎలాగో ఏమో ... నాకేం భయంలేదండి, దూరమైనా కాలేజికి వెళ్ళగలను. వెళ్ళలేనంటారా.. నే నేమన్నా చిన్న పిల్లనా చెప్పండి బి ఎ చదువుతున్నాను కానీ వాళ్ళే —'

"ఏమీ అనుకోనంటే ఓ విషయం చెప్పనా"

"ఊ చెప్పండి"

"ఎందుకులేండి"

"సందేహించకండి"

"మీ యింటిదగ్గరే మా కో యిల్లు చూడండి లేదా మీరు మా యింటి దగ్గరికి కొచ్చేయండి"

"అయితే ఏమిటి"

"ఏముంది ... మీ వాళ్ళకేబెంగాలేకుండ మిమ్మల్ని క్షేమంగా మీ వాళ్ళకి రోజూ నేను అప్పజెప్తాను"

"ఇదో ఉద్యోగమా"

"కాదు.. ఉపకారం"

"ఉపకారానికిపోతే మీ అసలుద్యోగానికి ముప్పొస్తుంది"


# ఇది మీకు చాలాఉపయోగం

మీనిత్యవ్యవహారాలకు "వ్యవహారదర్శిని" అనే తెలుగుపుస్తకం చాలాఉపయోగం అందులో ఏదైనా ఆస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనాఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికెవరివద్దఎలాలైసెన్సుతీసుకోవాలి, వివిధజాతుల వివాహ, విడాకులనిబంధనలు, స్త్రీపురుషుల ఆస్తిహక్కులు, ఎవరితోనైనా ప్రమాదం రాబోతే పోలీసురక్షణకు ఎవరికెలావ్రాయాలి. ప్రభుత్వఉచితఇండ్లస్థలాలు పొందటానికి ఎవరికెలాధరఖాస్తువ్రాసిపంపుకోవాలి, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలుఎలావ్రాయాలి వాటివివిధ నమూనాలు, అనేకచట్టాలవివరాలు ఇలాంటివెన్నో మీకుఉపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి 300పేజీలపుస్తకం ధర రూ. 12. పోష్టుఖర్చులదనం దేశసేవప్రచురణలు, 2. ఇందిరానగరు, వెంగలరావునగరువద్ద, హైదరాబాదు-500890కు ఉత్తరంవ్రాసి మీఉపయోగానికోపుస్తకం వి పి పోష్టుద్వారా పొందండి

"అసలుద్యోగమేమిటి. నేనింకా యూనివర్సిటీలో చదువుతూంటే"

"కొట్టకండి ... నాకన్నీ తెలుసు మీ గురించి. మీ పేరు ప్రకాశరావు. మిమ్మల్ని ప్రక్కా అని పిలుస్తారు. మీరు ఎమ్మెస్సీ వరకూ చదివారు. వుంటున్నది మెహిదీపట్నంలో. అవునా–"

"అరే యివన్నీ మీకెలా తెలుసు"

"తెలుసుకోవాలనుండాలిగానీ తెలుసుకోవడం వింత పనండీ" గలగలా నవ్వేసింది.

"నా మాట నాకే అప్పజెప్తున్నారన్న మాట."

"ఆఁ అది సరేగానీ, మీరు వచ్చి యిక్కడే బయటి మనిషిలా కూర్చుండి పోయినందుకు అమ్మ రుసరుసలాడుతోంది లోపలికి కనుక మిమ్మల్ని తీసుకురాకపోతే నాకు చివాట్లే. అవును మావయ్య, అత్తయ్య రాలేదా.. ముందు మీరు రండి బాబు"

* * *

అదీ పెళ్ళికి ముందు వారి పరిచయం.

వారి ధోరణి పెళ్ళయ్యాక, బాధ్యతల్లో నలిగాక వాళ్ళలో చాలా మార్పొచ్చేసింది.

ఆఫీసులో రావు అని పిలవబడే ప్రకాశరావు అదో టైపు మనిషి అనుకుంటూంటుంది జయలక్ష్మి.

సరిపోని జీతం, చికాకు కలిగించే ఆఫీసు వాతావరణం అతనిలో క్రమక్రమంగా కోపాన్ని విసుగుని తీసుకొచ్చాయి అతని ప్రవర్తన చూసే వారికి కక్కుర్తితనంగా తయారైంది.

# ప్రక్కా–ట్రిక్కు

ఆఫీసులో సూర్యారావు అన్న హెడ్ గుమాస్తాకి ట్రాన్స్‌ఫరైంది దాంతో పార్టీ... ఓ పదిహేను రూపాయలు రావు జేబు ఖాళీ చేసేసి అంతా కలిసిచ్చిన ప్రెజెంటేషన్‌లో దూరిపోయింది

మరుసటి వారంలో బంధువులింట్లో ఎవరిదో పెళ్ళి, ఓ పాతిక చదివించక తప్పలేదు.

డబ్బు యిబ్బందిగా వున్నప్పుడు యిలాంటివి మరీ ఎక్కువవుతుంటాయి

పిలుపులంటే మహా చిరాకనిపిస్తోంది ప్రకాశరావుకి.

కొన్ని కొన్ని మనస్ఫూర్తిగా వెడదామనుకున్న పెళ్ళిళ్ళకి, యితర ఫంక్షన్స్‌కి ఏదో సాకు చెప్పి ఎగ్గొటేశాడు. కారణం — మనీ ప్రాబ్లమ్.

పిలుపులుంటే నిజంగా చికాకే... సమస్యే. అది ఒక్క ప్రకాశరావుకే కాదు వెనక ఆస్తిపాస్తులేం లేక కేవలం జీతం రాళ్ళ మీద బ్రతికే అందరికీ– అయితే ప్రకాశరావు ధోరణి కాస్త ప్రత్యేకంగా చెప్పుకోవాలి పిలుపులంటే మంట అన్నవాడు తనూ మరొకరిని పిలవకూడదు. ఏమీ ఆశించకూడదు కానీ తన కూతురు బారసాలనీ, కొడుకు పుట్టినరోజనీ ... చెల్లాయి పెళ్ళని ... అదని యిదనీ యిలాంటివాటికి అందర్నీ పిలిచాడు. రాని వాళ్ళని ఏదైనా యివ్వాల్సొస్తుందని ఎగ్గొట్టారని తిటుకున్నాడు. ఏదో నాలుగు ప్రెజెంటేషన్స్ రావా .ఖర్చు కలిసొస్తుందనే తనూ పిలిచాడు అయితే తను మాత్రం చాలా వరకూ తప్పించుకుంటాడు. కానీ కొన్ని తప్పవు

* * *

"ఏమండీ ... యిదిగో కాఫీ" జయలక్ష్మి.

"ఇంతెందుకు యిది రెండు సార్లు త్రాగొచ్చు, నువ్వు త్రాగుదువుగానీ ఓ గ్లాసు పట్రా"

"నాకొద్దు. బాబు అన్నిసార్లు త్రాగలేను. వెధవకాఫీ పూర్తిగా మానేస్తే పీడాపోతుంది. ఒక ఖర్చూ తగ్గుతుంది. తీసుకోండి. చల్లారిపోతోంది"

"ఆ మాట ఎన్నేళ్ళ నుంచీ వింటున్నానో..."

"ఏమండీ"

"ఆఁ ఏమండీ"

"ఈ రికార్డర్ బావుంది కదా"

"ఆఁ"

"చూసి చెప్పండి. నే నేదో కొనేయమని పీక్కుతినేస్తానన్నట్లు బుర్రైనా ఎత్తరేం"

"ఆఁ చూడకేం ... ఆఫీసు నుంచి రాగానే చూశాను చెవులు చిల్లులు చేసే వాల్యూమ్ పెట్టావుగా యింతోటి రికార్డరు బావుంది. 'ఎక్సలెంటు' సర్టిఫికెట్ యిచ్చాను చాలా"

"విశ్వనాథంగారి పాప బర్త్‌డేకి ఆయన బ్రదర్ ఈ రికార్డర్ ప్రెజెంట్ చేశాడట."


# పోస్టలు రెగ్యులర్ కోచింగ్

డైరెక్టు: S S C.
డైరెక్టు: ఇంటర్
డైరెక్టు: B. A., B Com., Entrance
(Andhra University)
మెట్రిక్యులేషన్
M. A., M. Com., (All Subjects S. V. University)

వ్యక్తిగత శ్రద్ధ చూపుచూ ఉత్తమ పరీక్ష ఫలితములను అనేక సంవత్సరములనుండి పొందుచున్న ఏకైక సంస్థ.

పోస్టల్/రెగ్యులర్ కోచింగ్ తీసుకొనువారికి Board/University అడ్మిషన్సు నుండి పరీక్షల వరకు కోచింగ్/గైడెన్స్ యిచ్చు ఏకైక సంస్థ.

వివరములకు: 3/- M. O.

విజయ ట్యుటోరియల్ కాలేజి, గూడూరు, నెల్లూరు (జిల్లా)

"ఏముంది ఈసారి ఆఫీసులో లంచాలు బాగా ముట్టుంటాయి."

"అలా అని ఏందుకనుకోవడం"

"మరి లేకపోతే బర్త్‌డేకి రికార్డర్ ప్రెజెంట్ చేస్తాడా! అదీ ఖర్చులకు తట్టుకోలేని ఈ రోజుల్లో"

"సర్లేండి ... మనసుండాలి గానీ మార్గముండదా? ఏందుకూ మీతమ్ముడూ వున్నాడు. మన చంటాడి బర్త్‌డేకి ఏం తెచ్చాడు? షర్ట్-పాంటు, దళసరిగుడ్డ పట్టుకొచ్చాడు. ఏం చేశాం మనం, దిండుగలేబులు కుట్టించాం. ఛీ ఛీ కక్కుర్తి మనుషులు ... ఏమండోయ్ మర్చేపోయాను. మధ్యాహ్నం పోస్ట్‌లో పత్రికొచ్చింది. అదే చక్రపాణిరావు గారి అబ్బాయి పెళ్ళట రేపు బుధవారం. పాపం కొడుకు పెళ్ళి చూస్తానో లేదో అని తెగ కలవరించిపోయాడు. వెధవ మాయదారి గుండెజబ్బులు కదా."

"ఏమిటి బుధవారమా, ఏలా కుదురుతుంది. ఆఫీసో"

"శలవు పెట్టండి"

"శలవా ... నో నో సెక్షన్‌లో యిప్పటికే యిద్దరు శలవులో వున్నారు."

"మరి ఏలాగండి"

"ఎలాగా ఏముంది, రాలేకపోయాం అని ఓ కవరు — వద్దులే రేటు కూడా పెరిగింది కార్డుముక్క పడేస్తే సరి. వెళ్ళినప్పుడే వెడుతుంది"

"బాగా కావల్సినవాళ్ళు కదా..."

"అవుననుకో...కానీ శలవో..."

"మీరు అసలు ఏందుకు సందేహిస్తున్నారో నాకు తెలుసు. నెలాఖరు ప్రెజెంటేషన్ ఏం పట్టుకెళ్ళాలి అని కదూ ... మరేం కంగారు పడకండి. నే నంతా ఆలోచించాను ... మీకు తెలియకుండా..."

"ఆఁ తెలియకుండా"

"ఇక్కడ మా ఉమెన్స్ క్లబ్‌లో చిట్ కడుతున్నాను ఈ నెలలో నా కొచ్చింది ఆ డబ్బుతో ఏద్దైనా కొని పట్టుకెడదాంలేండి. ఇంకా ఏమిటి సందేహం."

"అబ్బే ఏమీలేదు"

"ఇంకేం మాట్లాడకండి. మనం వెడుతున్నాం."

* * *

ఓ రోజున ప్రకాశరావు చిన్నప్పటి ఫ్రెండు సాంబశివరావు, ఆయన భార్యా వచ్చి కూతురు రమ పెళ్ళికి తప్పకుండా రమ్మనమనిచెప్పి పత్రికిచ్చారు

"ఏమిటండి అలా డల్‌గా వున్నారు."

"సాంబశివరావు లేడు..."

"ఆఁ మీ చిన్నప్పటి ఫ్రెండు. మొన్నటిదాకా బానే వున్నాడు కదండి పాపం సరదాగా మాట్లాడేవాడు. పెద్ద వయసు కూడా కాదు. ఈ మధ్యే ప్రమోషనొచ్చింది పాపం"

"ఏమిటి మాట్లాడుతున్నావు... అయినా ఆయన కూతురు పెళ్ళి. ఆయనకేం కాలేదు"

"చంపేరు కదండి అయినా ఆయన కూతురికి పెళ్ళయితే మీ రాఏక్స్‌ప్రెషనేమిటి?"

"ఏదో ఒకటి ముట్టజెప్పాలి కదా"

"ఎగ్గొడితే సరి"

**అక్కడే!**

ఆకాశంలో
రాత్రి మాత్రమే
కనిపిస్తున్నాయి
తారకలు ...
రెండు పూటలా
అక్కడే
కనిపిస్తున్నాయి
ధరవరలు!

— ఏస్ వి ఆర్ సత్యనారాయణమూర్తి

"ఛ ఛ బావుండదు ... ఏంతో కావలసినవాడు. మన అబ్బాయి బర్త్‌డే కొచ్చినప్పుడు అంతా బిస్కెట్ ప్యాకెట్‌తో వచ్చినవాళ్ళే. ఆయన స్వీట్ ప్యాకట్‌తో బాటు వంద రూపాయలు చేతిలో పెట్టాడు. డబ్బుకోసం చూసుకున్నట్లుండకూడదు"

"మరి అన్నీ మీరే అంటే ఏలాగ — ఏదీ యిదేనా పత్రిక—ఏల్లుండే"

"అవును."

"ఇక్కడ శ్యాంనగర్‌లోనే! దగ్గరే మనకి. పెళ్ళికొడుకు ఐ. ఏ. ఎస్ అయ్యబాబోయ్... ఏంత కట్నం పోశాడో."

"అలా అనుకుంటారని తెలుసు. ఫర్ యువర్ యిన్‌ఫర్మేషన్ అబ్బాయి మంచి ఆదర్శాలున్నవాడు. పైసా కట్నం కూడా తీసుకోలేదట శివం చెప్పాడు. పెళ్ళి కూడా చాలా సింపుల్‌గా చేయాలన్నాడట. కానీ వీళ్ళే సంతంపట్టి అట్టహాసంగా చేస్తున్నారు"

"సరే అయితే అప్పోసొప్పో చేసి పదండి, తప్పుతుందా."

* * *

చదివింపులు చదివిస్తున్నారు.

అంతా హడావిడిగా వుంది

ప్రకాశరావు ఓ చిన్నప్యాకట్, దాంతోబాటు కవరు తీసుకొచ్చి రమ చేతిలో పెట్టాడు

ఓ చిన్న నవ్వు నవ్వి ప్రక్కనున్న పేద్ద పళ్ళెంలో పెట్టేసింది.

అంతా వెళ్ళిపోయాక, పెళ్ళి హడావిడి తగ్గాక వచ్చిన ప్రెజెంటేషన్స్ చూసుకుంటుండగా ఒక కవరు కనిపించింది. అందులో ఓ యాభై రూపాయల గిఫ్ట్ చెక్ వుంది. యిచ్చింది ఎవరో రమణారావట. అలా కొన్ని కవర్లొచ్చాయి ఆ తరువాత మరో కవరు ... అది ప్రకాశరావుది. కాగితం తీసి చదివితే,

చిరంజీవి సౌభాగ్యవతి రమ,

పసుపు కుంకుమలతో పది కాలాలపాటు చల్లగా వుండమ్మా—బ్యాంకుకు వెళి గిఫ్ట్‌చెక్ తీసుకోవడానికి టైము చాలక ఈ రెండొందల్నీ యిందులో పెడుతున్నాను. వెంటనే నీకు నచ్చిన వస్తువు కొనుక్కో ... డబ్బయితే ఖర్చయిపోతుంది.

ఇట్లు
ప్రకాశరావు.

డబ్బేది ... ?

ఆశ్చర్యంవేసింది ... చూస్తే కవరుకు కొట్టిన పిన్ను ఊడదీసినట్లుగా వుంది.

పెళ్ళి జనంలో ఏవరో కొట్టేసుంటారు.

ఛ అలాంటివారు ఏవరొచ్చారబ్బా ...

అంతా పెద్ద పెద్ద వాళ్ళే...

ఏమో ...

దొంగలు అని ముఖంమీద రాసుండదు కదా ?

ఆ విషయాన్ని వాళ్ళు అక్కడితో మర్చిపోయారు, కాసేపు బాధపడి.

కానీ,

ప్రకాశరావు అందులో ఆ కాగితం తప్ప మరేమీ పెట్టలేదనీ, పిన్‌చేసి తనంతట తనే ఊడదీశాడన్న విషయం వాళ్ళకేం తెలుసు. ప్రకాశరావు వేసిన ఈ ప్రెజెంటేషన్ ట్రిక్కు ప్రకాశరావుని దాటి కనీసం జయలక్ష్మికి కూడా తెలియలేదు. ప్లీజ్! మీరూ ఈ విషయాన్ని రహస్యంగానే వుంచండి.